31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026


# జిల్లా అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలి

**-జిల్లా పౌరసంబంధాల అధికారికి టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతిపాదన**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 19 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పక్షాన 2026 జిల్లా అక్రిడేషన్ కమిటీలో ఫెడరేషన్ తరఫున సభ్యునిగా స్థానం కల్పించాలని కొ రుతూ గురువారం టీడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవ రాజుతో కలిసి ఫెడరేషన్ ప్రతిపాదిత లేఖను జగిత్యాల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పి.నరేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల ఛేదనలో

# పోలీస్ జాగిలాల సేవలు కీలకం






**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 19:** నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల సేవలు కీలకమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ విభాగానికి చెందిన 'రాఖీ' అనే నూతన పోలీస్ జాగిలం (ఐఐటీఏ), మొయినాబాద్ లో 8 నెలల శిక్షణ ను విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన డాగ్ హ్యాండ్లర్ రమేష్కు ఎస్పీ సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల స్వాధీనం, నిందితుల గాలింపు, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ గుర్తించడం వంటి కీలక సందర్భాల్లో జాగిలాల సేవలు అమూల్యమని తెలిపారు. ఆధునిక కాలంలో నేరస్తులు కొత్త పద్ధతులు అవలంబిస్తున్న నేపథ్యంలో శిక్షణ పొందిన జాగిలాలు పోలీస్ విభాగానికి బలమైన ఆధారంగా నిలుస్తాయన్నారు.కఠినమైన శిక్షణతో మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారైన రాఖీ జాగిలం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో మరింత సమర్థంగా సేవలందిస్తుందన్నారు. జాగిలాలను నిర్వహించే సిబ్బంది మరింత అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు, హెడ్ కానిస్టేబుల్ కూర్మ రావు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

# త్వరగా పూర్తి చేయాలి





**జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 19 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. గురువారం కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు. గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకు నేం దుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపీ సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో -2లో

# 'పరిషత్' ఎన్నికలు 'గులాబీ'కి పరీక్షే





**చురకలు ప్రతినిధి హుజురాబాద్:** గ్రామపంచాయతీ, మునిసిపల్ ఎన్నికలు ముగిశాయి. ఇక మండల జిల్లా పరిషత్ ఎన్నికలు జరగనున్నాయి. వాటికి కూడా త్వరలోనే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి నోటిఫికేషన్ రానున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు హుజురాబాద్ నియోజకవర్గం లో గులాబీ పార్టీకి పరీక్షలా మారనున్నాయి. నిజానికి గులాబీ పార్టీ బి ఆర్ ఎస్ హుజురాబాద్ నియోజకవర్గంలో బలమైన క్యాడర్ను కలిగి ఉంది. ఏ పార్టీకి లేని సైన్యం ఆ పార్టీకి ఉంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓ మోస్తరు స్థానాలను సాధించి ఆధిపత్యం ప్రదర్శించిన ఆ పార్టీ.. మున్సిపల్ ఎన్నికలకు వచ్చేసరికి అనుకున్న లెవెల్లో ఆధిపత్య ప్రదర్శన చేయలేకపోయింది. హుజురాబాద్ లో 30కి 10 స్థానాలు జమ్మికుంటలో 30 కి 12 స్థానాలు మాత్రమే గెలుచుకుంది. హుజురాబాద్ లో కాంగ్రెస్కు 16, జమ్మికుంటలో మాత్రం 10 స్థానాలు వచ్చాయి. జమ్మికుంటలో ఇండిపెండెంట్ లతో కలిసి బి ఆర్ ఎస్ మున్సిపల్ పీఠం దక్కించుకోగా.. హుజురాబాద్ లో మాత్రం గులాబీ నుండి పీఠం చేజారిపోయింది. సుమారు సగం మందికి -2లో

## 10వ తరగతి విద్యార్థులపై

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-ప్రతివారం ప్రత్యేక అధికారులు పాఠశాలలు సందర్శించాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల సన్నద్ధతపై మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నెల రోజులు పదో తరగతి విద్యార్థులకు చాలా కీలకమని అన్నారు. అందువల్ల ప్రతి వారం ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను విధిగా సందర్శించి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రానున్న నెల రోజులపాటు ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతే వారి స్థానంలో మరొకరికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. -2లో

## ఇఫ్తార్‌లో పాల్గొన్న కార్పొరేటర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 19 :** రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్ కార్పొరేటర్ మీర్జా ఫజర్ బైక్ ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్నారు.పవిత్ర రంజాన్ మాసం మొదటి రోజు ఉపవాసం (రోజా) పురస్కరించుకొని నూరని మస్జిద్ లో సయ్యద్ ఖమర్ పాషా నిర్వహించిన ఇఫ్తార్ విందుకు 37వ డివిజన్ కార్పొరేటర్ మీర్జా ఫజల్ బేగ్ మరియు 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వల రంజిత్ పాల్గొన్నారు.అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నూరని మస్జిద్ కమిటీ సదర్ మీర్జా గయాస్ అలీ బేగ్, రహమత్ అలీ బేగ్, నిషాత్, చోటు, సయ్యద్ అఫ్రోజ్, ముర్తుజ, అజయ్, సంపత్, హరేందర్ మరియు 37 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క రాక

**-హెలిప్యాడ్‌ను పరిశీలించిన డిఎస్పీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 19 :** ఈ నెల 22న గంభీరావుపేట మండల కేంద్రానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యంలు బయో గ్యాస్ ప్లాంట్‌కు భూమి పూజ చేయనున్నట్లు పిసిసి నాయకులు కటకం మృత్యుంజయం తెలిపారు.మంత్రులు రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను సిరిసిల్ల డిఎస్పీ కత్రోజ్ నాగేంద్ర చారి,ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్, గంభీరావుపేట ఎస్ ఐ అనిల్ పరిశీలించారు.

## జూలపల్లి గ్రామంలో

## దోమల నిర్మూలన కోసం ఫాగింగ్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 19 :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దోమలపై సమరం కోసం జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో గురువారం ఫాగింగ్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ వార్డు సభ్యులు చిట్యాల రాయమల్లు బొల్లంపల్లి సంతోష్ కుమార్ ఇరుగురాల రాజు సోప్పరి సంతోష్ కుమార్ బండి శంకర్ సాగర్ల సౌజన్య ఇరుగురాల జీవనజ్యోతి పులి ప్రవళిక గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు...

**మొదటి పేజీ తరువాయి....**జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పరిషత్' ఎన్నికలు 'గులాబీ'కి పరీక్షే

**మొదటి పేజీ తరువాయి...**పైగా పాత అభ్యర్థులకే టికెట్లు ఇవ్వడం ఆ పార్టీకి నష్టం చేసింది. అధికారంలో లేకపోయినప్పటికీ ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే గులాబీ పార్టీ కాస్త మెరుగ్గానే పోరాడింది. అయితే మండల జిల్లా పరిషత్ ఎన్నికలు ఆ పార్టీకి పరీక్షలా మారనున్నాయి. హుజూరాబాద్ నియోజకవర్గంలో హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాలు ఉన్నాయి. బిఆర్ఎస్ ఆవిర్భావం నుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ ఆధిపత్యం కొనసాగించింది. ఈ స్థానాలన్నీ గతంలో బి ఆర్ ఎస్ లో ఈటెల రాజేందర్ ఉన్నప్పటివే. పంచాయతీ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి చెప్పుకోదగ్గ స్థానాలు సాధించిన బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్.. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఏ పాత్ర పోషిస్తారు? అన్నది చర్చనీయాంశం అయింది. కాంగ్రెస్ తరఫున నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అధికార బలంతో రాబోయే ఎన్నికల్లో తన ప్రభావాన్ని చూపాలని భావిస్తున్నారు.

**అంత ఈజీ కాదా?**

ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీరియస్ గా తీసుకోవాల్సి ఉంది. మునిసిపల్ ఎన్నికల్లో పాత అభ్యర్థులకే టికెట్లు ఇచ్చి చేజేతులా కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చినట్లు అయింది. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాల్సి ఉంది. జనాల్లో మంచి పేరు ఉండి అంగ బలం అర్థ బలం ఉన్న నేతలకే టికెట్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటినుండే ఆ పార్టీ శ్రేణులతో, తటస్థ వాదులతో సమావేశాలు నిర్వహించి మద్దతు సమీకరించాల్సి ఉంది. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో 100% గ్రామీణ ఓటర్లే ఉన్నారు. వీరంతా గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో లబ్ధి పొందిన ఓటర్లే. అలాగే ఈ ఎన్నికల్లో డబ్బుల పంపిణీ ప్రభావం కూడా మున్సిపాలిటీలో ఉన్న విధంగా ఉండదు. ప్రచారం కూడా అంత తీవ్రంగా ఉండదు. గ్రామీణ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని భావిస్తున్న తరుణంలో గులాబీ పార్టీ అన్ని మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాలను, ఎంపీపీ వైస్ ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకునే దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలని గులాబీ శ్రేణులు కోరుతున్నాయి. దూకుడుగా ముందుకు వెళ్లే కౌశిక్ రెడ్డిని టార్గెట్ చేసే విధంగా ప్రత్యర్థులు కాచుకుని చూస్తున్న తరుణంలో.. మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఆయన ముందుకు వెళ్లాలని ఆ పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

## 10వ తరగతి విద్యార్థులపై

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మొదటి పేజీ తరువాయి...** పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేలా, వారు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని అన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులను అత్యవసరమైతే తప్ప ఇంటికి వెళ్లేందుకు అనుమతించకూడదని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తున్నారో ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఇప్పటికే రెండు మోడల్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఆ పరీక్షల ప్రగతి నివేదిక ప్రకారం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని విద్యాధికారులను ఆదేశించారు.

**"పీఎం శ్రీ" పెండింగ్ బిల్లులపై సమీక్ష**

జిల్లాలో పీఎం శ్రీ కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలల్లో పెండింగ్ బిల్లుల అంశంపై విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ట్రెజరీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడితో కలిసి సమీక్షించారు. వేతన బిల్లులు మినహా అన్ని రకాల చెల్లింపులు వెనువెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్ ట్రెజరీ అధికారులు ప్రధానోపాధ్యాయులు సమర్పించిన బిల్లులను వెంటనే ఆడిట్ చేసి ఆమోదం కోసం పంపించాలని అన్నారు. వివిధ పాఠశాలల్లో వాననీటి సంరక్షణ గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు.ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి





**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఫిబ్రవరి 19::--** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరులోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గురువారం జరిగిన ఈ తనిఖీలో పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, ఆవరణలోని పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు తప్పనిసరిగా గ్యాస్ పొయ్యిపైనే వండాలని, కూరగాయలు తాజాగా ఉండాలని, వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు.అలాగే పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను వెంటనే ఏర్పాటు చేసి, కూరగాయల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తరగతుల్లో ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజన వసతులు విద్యా సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం కోరుట్ల పట్టణ కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ (గర్ల్స్) పాఠశాలలో నిర్మాణంలో ఉన్న సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించి, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తదుపరి టీజీఎంఎస్ కల్లూరులో పీఎం శ్రీ పథకం కింద జరుగుతున్న మేజర్, మైనర్ పనుల ప్రగతిని సమీక్షించి, వారంలోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అలాగే ఎస్ఎస్సీ విద్యార్థులు రాస్తున్న ప్రీ-ఫైనల్ పరీక్షల నిర్వహణ తీరును కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డీఈఓ రాము, కోరుట్ల తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 19 :** కోరుట్ల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పనులకు సంబంధించిన అవార్డు కాపీలను త్వరగా ఇవ్వాలని,పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని,మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా,తప్పు ఎంట్రీలు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యే విధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి,తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆత్మహత్యల నివారణ కౌన్సిలర్లు ఎక్కడ...?


**-విద్యా సంస్థల్లో ప్రభుత్వ నిర్ణయం పాటించరా..?**

**-విద్యార్థుల పోషక సంఘాల ఆందోళన**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 19 :** ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరి వేసుకున్న అమ్మాయి... పరీక్షల్లో తాను అనుకున్న ఫలితం రాలేదని బలవన్మరణానికి పాల్పడ్డ విద్యార్థి...పదో తరగతిలో పరీక్ష తప్పుతా నన్న భయంతో పురుగుల మందు తాగిన బాలుడు..వీటన్నిటికి కారణం మానసిక ఒత్తిడే..విద్యార్థులు దాన్నుంచి బయట పడాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్రంలో ప్రతి విద్యాసంస్థలో విద్యార్థుల ఆత్మహత్యలు నిలువరించడానికి కౌన్సిలర్ నియామకాలు చేపట్టాలని గతేడాది జులై 25న సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.ఆత్మహత్యల నివారణకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆ జీవోలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చర్యలు తీసికోవాలని,ర్యాంకులవేటలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. 100మందికి మించి ఉన్న అన్ని కార్పొరేట్,ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాల లు,కళాశాలలు,విశ్వ విద్యాలయాలు,కోచింగ్ సంస్థలు,హాస్టళ్ల నిర్వాహకులు కౌన్సిలర్లను తప్పనిసరిగా నియమించాలిని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అందుకు మార్గదర్శకాలు సైతం ప్రభుత్వం సూచించింది.కానీ ప్రభుత్వ ఆదేశాలు పాటించడం లేదని విద్యార్థుల పోషక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.మార్గదర్శకాలు ఇలా..పరీక్షల సమయంలో విషయ నిపుణులతో కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఎమ్మెస్సీ సైకాలజీ డిగ్రీ పొందిన మానసిక కౌన్సిలర్లను నియమించు కోవాలి.విద్యార్థుల శక్తి సామర్థ్యా లకు మించి విషయాలను లక్ష్యంగా పెట్ట కూడదు.మానసిక తెలివితేటలకు అనుగుణంగా ప్రత్యేక పాఠ్య ప్రణాళికను రూపొందించుకోవాలి.విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిస్థితిపై తల్లి దండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలి.మానసిక అనారోగ్య పరిస్థితికి గురైనప్పుడు పర్యవేక్షణ కమిటీకి ఫిర్యాదు చేయాలి.విద్యా సంస్థలన్నీ మెంటల్ హెల్త్ పాలసీని రూపొందించి అమలు చేయాలి.జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలి.ఇందులో విద్యా, వైద్యం, సామాజిక,రక్షణ రంగాలకి చెందిన నిపుణులను,సీనియర్ సిటిజెన్స్ రంగంలో సేవలు అందిస్తున్న,విద్యార్థి పోషక సంఘాల భాధ్యులను నియమించాలి.ఈ మార్గదర్శకాలు అన్ని ప్రైవేట్,ప్రభుత్వ విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలి.లేకపోతే కఠిన చర్యలతో పాటు గుర్తింపు రద్దు చేస్తుంది.ప్రభుత్వ విద్యాసంస్థల్లో బాధ్యులపై చర్యలు సంబందించిన అధికారులు తీసుకోవాల్సి ఉంటుంది.

**అమలు కాని ప్రభుత్వ ఉత్తర్వులు -హరి అశోక్ కుమార్ న్యాయ వాది, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, టీ విద్యార్థి పోషక జేఏసీ, జగిత్యాల జిల్లా.**

కౌన్సిలర్లను తప్పనిసరిగా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యాశాఖ ఆదేశాలు జారీచేసినప్పటికీ విద్యా సంస్థలు పాటించడం లేదని విద్యార్థుల మానసిక పరిస్థితులను తమకు తెలియజేయడం లేదని తల్లి దండ్రులు మా అసోసియేషన్‌కు ఫిర్యాదులు చేస్తున్నారు..మెంటల్ హెల్త్ పాలసీని రూపొందించడం లేదు.జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీల ఏర్పాటు పై విద్యా శాఖ స్పందన లేదు.వార్షిక పరీక్షలు సమీపిస్తున్నా విద్యార్థుల మానసిక తెలివితేటల కనుగుణంగా ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవడం లేదు.విద్యార్థుల్లో ఆత్మహత్యలు నిలువరించడానికి కౌన్సిలర్ల నియామకాలకు సంబందించి జిల్లాల విద్యాశాఖాధికారులు తగు చర్యలు తీసుకోక పోవడంతో విద్యాసంస్థల్లో ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కావడం లేదు. విద్యార్థుల్లో ఆత్మహత్యలు నిలువరించడానికి కౌన్సిలర్ల నియామకాలు వెంటనే చేపట్టేలా కరీంనగర్,జగిత్యాల,పెద్దపల్లి,సిరిసిల్ల రాజన్న జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా విద్యార్థుల పోషక జేఏసీ పక్షాన కోరుతున్నాం.



## ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,బీర్‌పూర్,ఫిబ్రవరి 19 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ను గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు ఎమ్మెల్యే డా.సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగూరు గ్రామ సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,బీర్పూర్,ఫిబ్రవరి 19 :** సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామంలో లక్ష్మీదేవి జాతరలో భాగంగా గురువారం అమ్మవారిని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సలీం, సర్పంచులు జ్యోతి శ్రీను, అశ్విని రమేష్, ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, ఆలయ చైర్మన్ లచ్చన్న, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, సుధాకర్ రావు, ఢిల్లీ రామారావు, శేఖర్ గౌడ్, స్వామి, నర్సింహారెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానించిన పాత్రికేయులు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 19 :** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన వేముల నాగలక్ష్మి రాజేష్ తోపాటు కౌన్సిలర్ వేముల రమాదేవిలను గురువారం ధర్మపురి సీనియర్ పాత్రికేయులు సన్మానించి అభినందించారు.ఇటీవల జరిగిన పుర ఎన్నికల్లో నాగలక్ష్మి 5వ వార్డు నుండి ఘనవిజయం సాధించగా ఆమె అత్త వేముల రమాదేవి సైతం 14వ వార్డు నుండి అత్యధిక మెజారిటీ తో విజయం సాధించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాత్రికేయ బృందం చైర్ పర్సన్ నాగలక్ష్మి,కౌన్సిలర్ రమాదేవిలను శాలువలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ధర్మపురి పట్టణాభివృద్ధికై పాత్రికేయుల మార్గదర్శనంఎంతో అవసరమని తగిన సూచనలు అందించాల్సిందిగా చైర్ పర్సన్ నాగలక్ష్మి ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక వరప్రసాద్, ఉపాధ్యక్షులు వడ్లూరి రవీందర్,రెంటం శంకర్, పాత్రికేయులు ఎస్.మురళి,జి.నర్సయ్య, కె.శ్రీరాములు, ఎస్.అశోక్,ఆర్.రమేష్,ఆర్.శ్రీనివాస్, కె.సుధీర్ కుమార్,రాంబాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల పాఠశాల సందర్శన



**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఫిబ్రవరి 19 :** కోరుట్లలోని పిఎంఎస్ హెచ్ఆర్ఐ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్మాణంలో ఉన్న రెండు అదనపు తరగతి గదులు సైన్స్‌ల్యాబ్ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనులపై సంబంధిత ఇంజనీర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.రాము,కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి,కోరుట్ల తహసీల్దార్ కృష్ణ చైతన్య,సెక్టోరియల్ ఆఫీసర్ సిహెచ్. సత్యనారాయణ,ఏఈ ధనుంజయ్,శశికుమార్,కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 19 :** ధర్మపురి పట్టణంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయం స్థానిక శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. సాయంత్రం శివాజీ జయంతి సందర్భంగా ధర్మపురి పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ శోభాయాత్ర నిర్వహించారు.శోభ యాత్రను మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. అంబేద్కర్ వివేకానంద, పటేల్ విగ్రహం గాంధీచౌక్‌ల మీదుగా శోభాయాత్ర నిర్వహించారు.అధిక సంఖ్యలో శివాజీ అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతమైన పాలన అందించి అభివృద్ధి చేయాలి

### -జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి)ఫిబ్రవరి 19 :** గ్రామాల్లో బాధ్యా యుతమైన సర్పంచులు పాలన అందించి గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర వహించాలి అని పెద్దపెల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. గురువారం పెద్ద పల్లి పట్టణంలోని మదర్ థెరీసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఇటీవల ఎంపికైన సర్పంచులకు రెండవ దశ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఇందులో అంతర్గాం ,ధర్మారం ,ఎలిగేడు ,జూలపల్లి ,రామగిరి,మంథని మరియు ముత్తారం సర్పంచులకు శిక్షణ తరగతులను ప్రారంభించారు. శిక్షకులుగా పెద్దపల్లి డిఎల్పిఓ దేవకీదేవి,మంథని డిఎల్పిఓ కొమురయ్య,ఏపీ డి సత్యనారాయణ మండల పంచాయతీ అధికారులు ఎస్ బి ఎం రాఘవులు ఈసీ అయ్యో ఖాన్,తదితరులు శిక్షణ ఇచ్చారు. ఐదు రోజులపాటు ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎల్పి ఓ వీర బుచ్చయ్య మాట్లాడుతూ...ప్రతి సర్పంచ్ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని,ప్రజలకు అందుబాటులో ఉండి పథకాలు అమలయ్యేలా చూడాలని గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో ముందుండి తీర్చాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య మురికి కాల్వల శుభ్రత వెంట వెంట చేయాలని అన్నారు. ఏ శిక్షణా కార్యక్రమంలో వివిధ గ్రామాల మండలాల సర్పంచులు పాల్గొన్నారు.



# పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### -ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శరత్ కుమార్
### -ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 19 :** విద్యార్థులు మానసికైర్యాన్ని, ఆత్మబలాన్ని పెంచుకొని పట్టుదలతో ఆత్మవిశ్వాసంతో మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శరత్ కుమార్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే ఫేర్వెల్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శరత్ కుమార్ సార్ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు విద్యార్థులు మానసికైర్యాన్ని, ఆత్మబలాన్ని పెంచుకొని పట్టుదలతో ఆత్మవిశ్వాసంతో ఎదగాలన్నారు. ఫిబ్రవరిలో జరిగే పరీక్షల లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు,ఇతర కళాశాల నుండి వచ్చిన ప్రిన్సిపాల్‌లు,వారి యొక్క ఉపన్యాసాలను ఇచ్చి విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్ విద్యార్థులతో మీరు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ కళాశాలలో ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ప్రతి ఒక్కరు ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని,మరియు ప్రభుత్వ కళాశాలలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాలుగా కోర్సులలో ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కేదారే ఈశ్వర్, శ్రీధర్,బుర్ర వెంకటేశం ,సామల వివేకానంద, కనకయ్య, చంద్రమౌళి, అరుంధతి, చంద్రశేఖర్, ఆంజనేయులు, విజయ,శ్రీనివాస్, సురేష్, రాజయ్య, శశిధర్, రాజశేఖర్, సుజిత ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎంసీ కుటుంబానికి పరిహారం చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 19 :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ. 1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ తదితరులు ఉన్నారు.

# గోపాలరావుపల్లె శివారులో పులి అడుగులు

### -ధ్రువీకరించిన అటవీ శాఖ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 19 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లె అటవీ ప్రాంతంలో పులి అడుగు జాడలు కనిపించినట్లు గ్రామస్తుల పేర్కొన్నారు గ్రామ శివారులోని మానేరు ప్రాంతంలో పులి సంచరించిన ఆనవాళ్లను గుర్తించి అటవీ శాఖ అధికారులు పులి సంచరించిన విషయాన్ని ధ్రువీకరించారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పులి జాడ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ప్రజలెవరు మానేరు వైపు వెళ్లవద్దని,ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. పులి సంచారం సమాచారంతో ఆయా గ్రామాల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





# చక చక జరుగుతున్న అంగన్వాడి భవన నిర్మాణ పనులు

### -పనులను పరిశీలించిన సర్పంచ్ ఎలగందుల నర్సింలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 19 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడి భవననిర్మాణం పనులను స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసింహులు వార్డు సభ్యులు ఆంజనేయులుతో కలిసి గురువారం పరిశీలించారు. అక్కడ స్కూల్ హెడ్మాస్టర్ సంపత్ ఫోర్త్ సెంటర్ అంగన్వాడి టీచర్ కవిత లున్నారు. అంగన్వాడి భవన నిర్మాణం పనులను చకచక పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సత్యంరెడ్డిని సర్పంచ్ ఎలగందుల నరసింహులు సూచించారు.

# జీతం ప్రతి నెల ఒక నిరుపేదకు ఇస్తాము

### -మంథని 6వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 19 :** ఇటీవల జరిగిన మంథని మున్సిపల్ ఎన్నికల్లో బోయిన్ పేట్ 6 వార్డ్ నుండి ఇండిపెండెంట్ గా సింహం గుర్తుపై పోటీ చేసి పెద్దపల్లి జిల్లా లోనే భారీ మెజారిటీతో గెలుపొందిన పోతరవేని శ్రీలతక్రాంతికుమార్ బోయిన్ పేట్ ప్రజల మాటే నాకు శిరోదార్యం అని తనకు వచ్చే నెల జీతాన్ని ప్రతి నెల బోయిన్ పేట్ లోని ఒక నిరుపేద కుటుంబానికి అందజేస్తానని బుధవారం రాత్రి నాగులమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ప్రకటించారు... అలాగే అధికార పార్టీ నాయకులు ఎన్నో ఒత్తిడులకు గురిచేసిన కూడా వాటిని లెక్కచేయకుండా ఇంతటి భారీ విజయాన్ని అందించిన బోయిన్ పేట్ 6 వార్డ్ ప్రజలకు అండగా నిలిచి ప్రతి ప్రభుత్వం పథకాన్ని వారి గడప కాడికి అందించేలా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. అలాగే బోయిన్ పేట్ అభివృద్ధికి ధ్యేయంగా పనిచేస్తు గతంలో చేసిన సేవలు అలాగే కొనసాగుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పేట్ ప్రజలు మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఆర్టిఏ బృందం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 19 :** రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆర్టిఏ బృందం దర్శించుకుంది. సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సందర్శించిన యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎస్ వెంకటేశ్వర్లు రాష్ట్ర మహిళా సోమలక్ష్మి ఆధ్వర్యంలో దేవస్థానం ఈవో రాజ్ కుమార్ చేతుల మీదుగా సంవత్సర కాలమాని ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కె సత్యనారాయణ గౌడ్ టెంపుల్ చైర్మన్,నరేడ్ల శ్రీనివాసరావు డైరెక్టర్,రవి డైరెక్టర్,రామచంద్ర రెడ్డి డైరెక్టర్,మరియు యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపియన్ కమాన్ పూర్ మండల కన్వీనర్ గుర్రాల చంద్రమౌళి కూడా పాల్గొన్నారు.

# పిల్లలు, గర్భిణీలకు కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడీలు

**-మేయర్ కొలగని శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** అంగన్వాడి సేవలు నేడు సమాజానికి కీలకంగా మారాయని , బాల బాలికలకు , గర్భవతులకు పుష్టికరమైన ఆహారము అందించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున కోతి రాంపూర్ పరిధిలో గల అంగన్వాడీల కేంద్రాల ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల



లోపు పిల్లలు,గర్భిణీలు,పాలిచ్చే తల్లులు, పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు,టీకాలు వంటి ఎన్నో ముఖ్యమైన సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయన్నారు. ఈ సేవలు అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పోషకాహారంతో పాటు పిల్లల పెరుగుదల,ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లను సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు.ఎందుకంటే పిల్లల తల్లుల అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడి టీచర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు, పేద మహిళలకు అంగన్వాడీ పరిధిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డి డబ్ల్యు ఆఫీసర్ సరస్వతి, సిడిపిఓ ఆఫీసర్ సబితలతో పాటు ఐసిడిసిఎస్ సూపర్వైజర్స్, స్టాఫ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం ఆధ్వర్యంలో ముస్లిం ఖైదీలకు ఇఫ్తార్ సామాగ్రి పంపిణీ

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తూ.. ఉపవాస దీక్షలు (రోజా ) చేపడుతున్న ముస్లిం ఖైదీలకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ భారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు, ఖైదీల ఇఫ్తార్ కోసం పండ్లు, డ్రైఫ్రూట్స్, నమాజ్ కోసం జానిమాజులు, టోపీలు, తస్బీహ్, సూరే యాసిన్, సూరే రహమాన్, ఖురాన్ మజీద్, సుర్మా, అత్తర్ లను పంపిణీ చేశారు. జిల్లా జైలు పర్యవేక్షడికి, జైలర్ కు ఈ సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు గత 28 సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఖైదీలకు ఇఫ్తార్ సామాగ్రి, నమాజ్ ఆచరించడం కోసం సామాగ్రి, ఖురాన్ లను అందిస్తున్నామన్నారు. ఇదే



కాకుండా రంజాన్ పర్వదినం ఈదుల్ ఫితర్ సందర్భంగా కుల మతాలకు అతీతంగా యావత్తు ఖైదీలకు, జైలు సిబ్బంది మొత్తం 500 మందికి చికెన్ బిర్యానీ, షీర్ ఖుర్మా సెమియాలను పంపిణీ చేస్తున్నామన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం పార్టీ అభివృద్ధి కోసం, నాయకుల కోసం పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఖైదీలకు, ముస్లిం సమాజానికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ముస్లిం సమాజానికి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంజాన్ మాసంలో చెడును పారద్రోలి.. మంచిని ప్రసాదించాలని, ఎంఐఎం దేశ వ్యాప్తంగా విస్తరించి విజయం సాధించాలని, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వాన్ని ప్రజలు బల పర్చాలని అల్లాహ్ ను వేడుకున్నారు. ఎక్కువ సమయం ఫోన్లలో కాకుండా ప్రార్థనల్లో గడపాలని ముస్లిం యువతకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, కార్పొరేటర్లు మాజిద్ హుస్సేన్, మొహసీన్ మొహియుద్దీన్, నాయకులు అజర్ దబీర్, ఫసియుద్దీన్ ఖాలీద్, బాబుజానీ, అరిఫ్ అహ్మద్, అంజద్ ఖాన్, వాజిద్ అలీఖాన్, అక్బర్, షబ్బీర్, సాజిద్, అసిమ్, గాలి రాజు, లింగంపల్లి శ్రీనివాస్, అన్నిమల్ల సురేష్, బెజ్జంకి సుధాకర్, మేరాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల మాటను నిలబెట్టుకున్న కౌన్సిలర్ పంజాల మనోజ్

**-వివాహానికి ఆర్థిక సహాయం అందించిన మనోజ్**

**-అభినందించిన ఓటర్లు**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 19 :** హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 21వ వార్డు నుండి పోటీ చేసిన బిజెపి అభ్యర్థి పంజాల మనోజ్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకొని అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. వార్డులో ఓ ఓటరు కుమార్తె ముందస్తు వివాహ వేడుకలకు గురువారం హాజరై రూ. 10,116 /- లు కానుకగా అందించారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పంజాల మనోజ్ 21వ



వార్డు నుండి గెలుపొందాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్లకు కానుక వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. 21వ వార్డు ప్రజల కోసం తన వంతుగా సేవ చేయాలని ఆలోచనతో పంజాల మనోజ్ 9 వాగ్దానాలతో ప్రజల ముందుకు వెళ్లారు. వార్డు ప్రజల సంక్షేమం అభివృద్ధి తో పాటు వార్డులోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్న అంశాలు వార్డు ప్రజలను ఈ ఎన్నికల్లో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పంజాల మనోజ్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తనపై విశ్వాసం నమ్మకం ఉంచి గొప్ప విజయాన్ని చేకూర్చారన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ విజయం మరిచిపోలేనిదని, వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు, అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని పంజాల మనోజ్ ఉద్వేగంగా అన్నారు. ఈ సందర్భంగా మనోజ్ ను వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మనోజ్ తండ్రి, బిజెపి నేత పంజాల కళాధర్, బిజెపి నేతలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఔదార్యం

**-స్నేహితుని కుటుంబానికి 45 వేల ఆర్థిక సాయం అందించారు**



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 19 :** వీణవంక మండల పరిధిలోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన కొల్లూరి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి పదవ తరగతి 2003బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 40,500/- రూపాయలను సేకరించి వారి కుటుంబానికి సభ్యులకు అందించారు.వారి చిత్రపటానికి పూలు వేసింది అర్పించారు.వారి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.పూర్వ విద్యార్థులు కోమల్ రెడ్డి,సురేష్,శ్రీకాంత్,స్వామి,రత్నాకర్ రెడ్డి, రాజిరెడ్డి, రత్నాకర్ రెడ్డి, సంతాజి, సరిత, రజిత, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# మేయర్‌ను సన్మానించిన అంతర్గాం తహసిల్దార్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (అంతర్గాం)ఫిబ్రవరి 19 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతార్గం తహసీల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ రామగుండం మేయర్ మహంకాళి స్వామిని కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, అంతర్గం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ



రామగుండం మేయర్ గా ఎనికైనా మహంకాళి స్వామి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మున్సిపల్, మండలలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు,ప్రభుత్వ అధికారులకు కూడ మండలల అభివృద్ధి కి ప్రభుత్వం నుండి మీ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరటం జరిగింది.దీనిలో భాగంగానే నూతనంగా ఎన్నికైనటువంటి మేయర్ మహంకాళి స్వామిని శాలువ,పూల బొక్కాతో సన్మానిచడం జరిగిందని అంతర్గాం తహసీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బండలింగంపల్లిలో వివో బిల్డింగ్ నిర్మాణం పరిశీలన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 19 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వివో బిల్డింగ్ నిర్మాణాన్ని గురువారం ఎంపీడీఓ సత్తయ్య, స్థానిక సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్‌లు కలిసి గురువారం పరిశీలించారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం నాణ్యతగా పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని వాటర్ ఫ్లోరింగ్ చేయించాలని ఎంపీడీవో కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.అక్కడ ఉప సర్పంచ్ బొడ్డు రాజు పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్ కాంట్రాక్టర్ రాధారపు శంకర్ హౌసింగ్ ఇంజనీర్ చైతన్య వార్డ్ మెంబర్స్ దయాకర్ రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**-మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ గౌడ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఫిబ్రవరి 19 :** కోరుట్ల మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ గౌడ్ తెలిపారు.గురువారం పట్టణంలోని 16వ వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో చైర్ పర్సన్ దంపతులను,వైస్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావుల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి, అవసరమైన నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, తమపై నమ్మకంతో పదవులు అప్పగించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్ ఉల్ ఆహద్, మూడో వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ,డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య,మాజీ కౌన్సిలర్ చిట్యాల లక్ష్మణ్,మైస ఆనంద్, యాటం అరుణ్, డాక్టర్ అబ్దుల్లా,గురువంతుల సత్తయ్య, ఉయ్యాల శేఖర్, కండ్లే మైకల్, బలిజ శివప్రసాద్, నజీముద్దీన్, అయూబ్, రాజు వీర్, తిరుపతి, రవి, శేఖర్, మైస రాజేష్, బలిజ సంతోష్ కుమార్, ఉయ్యాల మాదేశ్, మైస నవీన్, నరేందర్, వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్పి పావని, అంగన్వాడీ టీచర్ ప్రభ, పసుల దేవరత్న, గుడిసెల తుక్కమ్మ, పసుల శాంత, ఉయ్యాల భారతి, కండ్లే రాజమణి, చిట్యాల గంగు, గుడిసెల మాధవి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఛతపతి శివాజీ, “స్వరాజ్యం” అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారు

**-హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ మహారాజ్**

**-కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** చత్రపతి శివాజీ మహారాజ్, “స్వరాజ్యం”అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారని, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ అని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ కొనియాడారు.కరీంనగర్ పట్టణం పద్మనగర్ లో శివాజీ యువ సమితి ఆధ్వర్యంలో గురువారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు.సామాన్య కుటుంబానికి చెందిన శివాజీ ఒకమహా సామ్రాజ్యానికి చత్రపతిగా ఎదిగిన తీరు భారతదేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు.శివాజీ వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది వేసింది ఆయన తల్లి జిజియా భాయి అని, వారి వంశపారంపర్య వీరత్వం కూడా శివాజీలో ఆత్మగౌరవ జ్వాలను రగిల్చిందన్నారు.ఆ క్రమంలోనే యుద్ధ తంత్రాలు,సైనిక వ్యూహరచన, పరిపాలనా దక్షతను శివాజీ పుణికిపుచ్చుకున్నారని తెలిపారు. దుర్భేద్యమైన కోటల నిర్మాణం, గెరిల్లా యుద్ధ తంత్రాలతో శత్రువుల గుండెల్లో నిద్రపోయిన శివాజీ,“స్వరాజ్యం”అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారన్నారు.1674లో జరిగిన రాజ్యాభిషేకంతో మరాఠా సామ్రాజ్యం సుస్థిరమైందన్నారు. భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అని అన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదు, భారతీయ ఆత్మగౌరవ విజయానికి ప్రతీకగా నిలిచారన్నారు.“శౌర్యం కేవలం ఖడ్గంలో ఉండదు.అది పాటించే విలువల్లో ఉంటుంది.నాయకత్వం అధికారంతో రాదు.అది మన ఆత్మగౌరవం నుండి పుడుతుంది.” స్వేచ్ఛ స్వాతంత్రాల పట్ల, స్వరాజ్ పాలన పట్ల శివాజీ చూపిన మార్గం తర్వాతకాలంలోజాతీయస్థాయి లో స్ఫూర్తిని నింపిందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, ధర్మం,కరుణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలన్నారు.ప్రోగ్రామ్ అనంతరం మేయర్ కొలగని శ్రీనివాస్,మాజీ డిప్యూటీ మేయర్ సునీల్‌రావులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గుంజేటి శివ,శివాజీయువ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్,హరికాంత్ ,ఆదిత్య కిరణ్,అన్వేష్,మనీ బిజెపి నాయకులు ప్రమోద్‌రావు సత్తిరెడ్డి, కొమరన్న,అనిల్ సదానందం,శివరాం లుక్క విజయ్,రాజు,వెల్దండి మురళి సుధాకర్,వెంకటాద్రి,సుభాష్,హరి దాస్ కుమార్,నరసయ్య మధుసూదన్, పరుశురాం, రాజేశం,ప్రవీణ్, విష్ణు ,మహేష్ నరేష్, ధీరజ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ యువతకు ఆదర్శం

**-బిజెపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 19 :** చత్రపతి శివాజీ యువతకు ఆదర్శమని బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి అన్నారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం రామ గుండం నియోజకవర్గం రామగుండం మండలంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ యూత్,శివాజీ యువత ఆధ్వర్యంలో రామగుండంలో మాజీ జెడ్పిటిసి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడైన ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.మరాఠా యోధుడు, భరతమాత కన్న ముద్దుబిడ్డ అయిన శివాజీ మహారాజ్ జయంతి సందర్భం గా ఆ పోరాట వీరుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. అనంతరం ర్యాలీ రామగుండం రామాలయం నుండి ప్రారంభమై ఎన్ టిపిసి ప్రాంతం,లక్ష్మీనగర్ చౌరస్తా మీదుగా జిఎం కాలనీ వద్ద గల ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు ఉత్సాహభరితంగా సాగింది.అనంతరం నాయకులు,యువత విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కందుల సంధ్యారాణి యువతకు శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సాయి చిన్ను,సాయి గౌడ్,లక్కీ,బబ్లూ ,కార్తీక్, రిషి,ఆకాష్,రోహిత్ సాయి,చరణ్, సన్ని,వికాస్,గని,బాబు, విభూ,హర్ష, లడ్డు,రోహిత్,ఆకాష్, చింటూ, నందకిషోర్,విన్ని,కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి అభివృద్ధికి కృషి చేస్తా

**-ధర్మపురి చైర్ పర్సన్ నాగలక్ష్మిరాజేష్**



**చురకలు విలేకరి,ధర్మపురి,ఫిబ్రవరి 19 :** ధర్మపురి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తామని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.గురువారం పట్టణంలోని ఐదవ వార్డులో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని 15 వార్డులను అభివృద్ధి చేస్తూ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో పట్టణంలో మిగిలి ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్,వాంకుడోత్ విజయబాబు,వార్డు ప్రజలు తదితరులున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 19 :** శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో శ్రీ చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం రంజిత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,యూత్ అసోసియేషన్ సభ్యులు మోటం అజయ్ రెడ్డి రాజుల నవీన్,మోటం హరీష్, వైద్య సాయిరాం,చిన్నాల ఐలయ్యయాదవ్, వోరం భానుచందర్,రామిడి శ్రీనివాస్,బత్తిని నరేష్ గౌడ్,రాయిశెట్టి రవిబాబు,నీల శ్రీకాంత్,గేల్లు కుమార్,భోగం అనిల్,వోరేం అవినాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్‌కు ప్రత్యేక ఛాంబర్ కేటాయించవద్దు

**-జిల్లా కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్‌కు కాంగ్రెస్ కార్పొరేటర్ల వినతి**

**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి, 19 :** కరీంనగర్ డిప్యూటీ మేయర్ కు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఎలాంటి ఛాంబర్ ఛాంబర్ కేటాయించవద్దని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు విన్నవించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని నిబంధనల ప్రకారం ఛాంబర్ కేటాయించే అవకాశం లేదని వివరించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ కు ప్రత్యేక ఛాంబర్ లేదా కార్యాలయ గది కేటాయించడం చట్టపరమైన విధానాలకు విరుద్ధమని కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ అభ్యంతరం పూర్తిగా చట్టంలోని నిబంధనల ఆధారంగా మాత్రమేననీ వివరించారు. వ్యక్తిగత కారణాలతో కాదని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు స్పష్టం చేశారు. దయచేసి తమ ఫిర్యాదు పై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆకుల నర్మదా నర్సన్న, మల్లికార్జున రాజేందర్, వైద్యుల అంజన్ కుమార్, చాడకొండ బుచ్చిరెడ్డి, గంట శ్రీనివాస్, సరిల్ల ప్రసాద్, ఆకుల నందిని ఉదయ్, పడిశెట్టి భూమయ్య, కళ్ళపల్లి శారద బాలరాజు, గుమ్మడి రాజకుమార్ సికిందర్ ఇక్రమ్, జగన్ రెడ్డి పడాల శ్రీజ అజయ్,భాస్కర్ నాయక్,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు వినియోగించుకోవాలి

**-జిల్లాలో ఎరువులకు కొరత లేదు**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-తంగళ్ళపల్లిలోని ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 19 :** రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమఅగ్రవాల్ పిలుపు నిచ్చారు.తంగళ్ళపల్లిలోని గ్రోమోర్ ఎరువుల షాప్‌లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎందరు రైతులు ఎరువులు బుకింగ్ చేసుకున్నారు? ఎందరు తీసుకువెళ్లారో ఆరా తీసి..రిజిస్టర్లు పరిశీలించారు. యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రిజిస్టర్లలో తనిఖీ చేశారు. షాప్ లో నిన్న రాత్రి స్టాక్ వివరాలు,ఈ రోజు ఉదయం స్టాక్ వివరాలు పరిశీలించారు.అలాగే గోడౌన్ లో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిలువలను అక్కడ ఉన్న సిబ్బందితో లెక్కింపజేసి సరి చూసారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమఅగ్రవాల్ మాట్లా డుతూ ..రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్‌లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్‌లు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్‌లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. యాప్ డౌన్ లోడ్, బుకింగ్ విషయంలో రైతులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఈనెల 1వ తేదీ నుంచి ఈరోజు వరకు 92వేల 735 సంచుల యూరియా వచ్చిందని,యాప్ ద్వారా జిల్లాలోని 84 వేల68 మంది రైతులు ఎరువుల కోసం బుకింగ్ చేసుకున్నారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.79 వేల 948 మంది కొనుగోలు చేయగా, ఇంకా 11వేల 694 నిలువ ఉందని, 740 మంది రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకుని ఇంకా తీసుకువెళ్ల లేదని వివరించారు.జిల్లాలో ఎరువులకు కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.పరిశీలనలో ఏడీఏ ప్రదీప్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను, మంత్రిని ఆహ్వానిస్తారా?

**-హుజురాబాద్ మునిసిపల్ పీఠంపై కాంగ్రెస్ కార్యవర్గం!**
**-రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లేనా?**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి)**

మునిసిపల్ ఎన్నికలు ముగిసాయి. ఇక రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సి ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మున్సిపల్ పీఠంపై కూడా కాంగ్రెస్ కార్యవర్గమే ఉంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన రౌంటాల సుహాసిని మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. కానీ స్థానికంగా ఎమ్మెల్యే మాత్రం బి ఆర్ ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి ఉన్నారు. అలాగే కేంద్ర మంత్రిగా కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఉన్నారు. జిల్లా మంత్రులుగా పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇంచార్జి మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. నిజానికి మున్సిపల్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా మర్యాదపూర్వకంగా వారికి ఆహ్వానం పంపాల్సి ఉంది. రాజకీయాలకు అతీతంగా వారిని ఆహ్వానించి సన్మానించి నిధుల కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది. పట్టణంలోనూ అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. కానీ కాంగ్రెస్ పాలకవర్గం వారందరినీ ఆహ్వానించి కలుపుకొని ముందుకు వెళ్లాలని అందరూ కోరుకుంటున్నారు. కొత్త చైర్మన్గా సుహాసిని కి గత అనుభవం తక్కువే. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సూచనలతో ఆమె ముందుకు పోవాల్సిన పరిస్థితి ఉంది. దీనికి అనుభవజ్ఞులైన కౌన్సిలర్లు కూడా ముందు పడి చొరవ చూపాల్సిన అవసరం ఉంది.ఎన్నికలు ముగిసినందున రాజకీయాలను పక్కనపెట్టి యాక్టివ్గా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది.

**ముఖ్యమైన అభివృద్ధి పనులు**

పట్టణంలో ఐబి అతిథి గృహం ఆవరణలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అసంపూర్తిగా ఉంది. దీనిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చేపలను కూరగాయలను అమ్ముతున్నారు దానిని కట్టడి చేయాలి. పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ కూడా పెండింగ్ లోనే ఉంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాకింగ్ ట్రాక్, ఆధునిక జిమ్, ఇండోర్ స్టేడియం నిర్మాణం జరగాల్సి ఉంది. కాకతీయ కెనాల్ పక్కన అన్ని వసతులతో అర్బన్ పార్క్ నిర్మాణం జరగాలి. కేసీ క్యాంపులో సరిపోయినంత ప్రభుత్వ స్థలం ఉన్నందున అక్కడ కూడా అర్బన్ పార్క్ నిర్మాణం కావాలి. మున్సిపాలిటీ కి సంబంధించి ఒక నర్సరీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సహకారంతో ఏర్పాటు చేయాలి. ఇందిరా నగర్లో కరీంనగర్ బోర్నపల్లి రోడ్డును నిర్మించాలి. కాకతీయ ప్రధాన కాలువను అనుకొని ఉన్న బోర్నపల్లి - ఫైర్ స్టేషన్ రోడ్డు నిర్మాణం కూడా కావాలి. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ తో పాటు అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కూడా జరగాలి. స్మశాన వాటిక కనుకులగిద్ద కు వెళ్లే మార్గంలో చిలక వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం జరగాల్సి ఉంది. శివారు కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం జరగాల్సి ఉంది. అలాగే మునిసిపాలిటీలో విలీనమైన దమ్మక్కపేట, బోర్నపల్లి, కొత్తపల్లి, ఇప్పల నర్సింగాపూర్ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి జరగాలి. వరంగల్ కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉన్న హుజురాబాద్ పట్టణంలో కేసీ క్యాంప్ నుండి ఫైర్ స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ జరగాలి. 1998లో నాడు ఇర్ఫాన్ సంస్థ నిర్మించిన రోడ్డు ఉంది. అప్పటికి ఇప్పటికీ ఎంతో ట్రాఫిక్ పెరిగింది. వాహనాల సంఖ్య పెరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకు రోడ్డు విస్తరణకు అవకాశం ఉన్నప్పటికీ చేయడం లేదు. ప్రస్తుతం ప్రధాన రహదారి వెంట డ్రైనేజీ నిర్మాణం జరుగుతోంది. అయితే ఎక్కడా మట్టి లేకుండా ఫుట్ పాత్ తో పాటు రోడ్డు విస్తరణ జరగాలి. మళ్లీ మళ్లీ రోడ్డును తవ్వకుండా మిషన్ భగీరథ, బిఎస్ఎన్ఎల్, విద్యుత్ శాఖ సహకారంతో రోడ్డు విస్తరణ చేయాలి. పట్టణంలోని అన్ని వీధుల్లో హరితహారం కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి హుజురాబాద్ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దాలి. మోడల్ చెరువును మినీ ట్యాంక్ బండ్ మాదిరిగా చేయాలి. పట్టణంలోని ముఖ్య కూడళ్లలో సుందరీకరణ పనులు జరగాలి.

**నూతన పాలకవర్గంపై ఎన్నో ఆశలు**

కేవలం మున్సిపాలిటీకి వచ్చే ఇంటి పన్నులు, ఆర్థిక సంఘం గ్రాంట్లు, నిధులు, కిరాయిలు, తై బజార్ వేలం, ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయం హుజురాబాద్ అభివృద్ధికి సరిపోదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక నిధులు రావాల్సి ఉంది. ఇందుకు మంత్రుల చొరవ, సిఫార్సులు అవసరం. గత పదేళ్లలో హుజురాబాద్ లో చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ప్రధాన రహదారుల నిర్మాణం, అంబేద్కర్ కూడలి సుందరీకరణ తదితర పనులు చేశారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ప్రజల ఆశలను వమ్ము చేయకుండా అభివృద్ధిలో ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు కాంగ్రెస్ పాలకవర్గంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశం కూడా ఆ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేలా చేసింది. ప్రజల ఆకాంక్షల మేరకు నిర్మాణాత్మకంగా అభివృద్ధి విషయంలో ముందుకు వెళ్లాలని పట్టణ ప్రజలు కొత్త మున్సిపల్ కార్యవర్గాన్ని కోరుతున్నారు.

## డైవర్ట్ పాలిటిక్స్, డ్రామా పాలిటిక్స్


# బండికి వెన్నతో పెట్టిన విద్య



**-బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలి**
**-విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** డైవర్ట్ పాలిటిక్స్,డ్రామా పాలిటిక్స్ కేంద్రహోమ్‌శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వెన్నతో పెట్టిన విద్య అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ మరియు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,గంట శ్రీనివాస్ ,వరాల నర్సింగం,పర్వతం మల్లేశం, కాంతాల జగన్ రెడ్డిలతో కలిసి ఆర్ అయిండ్ బి గెస్ట్ హౌజ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ తో రహస్య ఒప్పందం చేసుకొని ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మా సందాన మేము కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో క్యాంపు పెట్టుకుంటే ఆగమేఘాల మీద ఇండిపెండెంట్ లకు బీజేపీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని నరేందర్ రెడ్డి విమర్శించారు.కరీంనగర్ ప్రజలు బీజేపీ ఎంపి ని బీజేపీ ఎమ్మెల్సీని బీజేపీ మేయర్ ను గెలిపించారని ఇప్పటివరకు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు చేసిందేమీ లేదని ఇప్పటికైనా మొన్న కేంద్ర ప్రభుత్వం ద్వారా చేస్తామని అనేక హామీలు ఇచ్చారని వాటన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చిత్తశుద్ధితో పని చేస్తుందని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరస్తుందని ఇంకా మిగిలిపోయిన పథకాలు అమలు చేస్తా మని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మీ చిత్తశుద్ధిని ప్రదర్శించమని నరేందర్ రెడ్డి కోరారు.ఇప్పటికైనా విజ్ఞులైన ప్రజలు బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే ఎక్కడికక్కడ నిల దీయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఎండి చాంద్, ఎండి లయక్,ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, వీర దేవేందర్, బషీర్,భారీ,కీర్తి కుమార్, హనీఫ్, ఫజల్,జమీల్,యోనా,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజ్జన్నను కలిసిన రామగుండం మేయర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 19 :** రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మేయర్ మహంకాళి స్వామి మరియు డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.